5671



# ఓసినా నా పెళ్లామా...!

నా పెళ్లాం పేరు కనకం ! మనిషి కాస్త ముదురు ! మాటకు మాట సమాధానం చెప్పే సద్గుణ సంపన్నురాలు! పి.జి. చేసిన నేటి మహిళ! మనిషిలో రవంత తెగింపుంది.

మెళ్లో తాళి తప్పించి ఒంటిన చిన్న మెత్తు బంగారం లేదు. వాళ్ల డాడీ.. అనగా నా మామగారు పరమలోభి ! బోలెడంత బ్లాక్‌మనీ వున్న వ్యాపారవేత్త !. పిల్లికి బిచ్చం పెట్టడు. కాకికి ఎంగిలి చెయ్యి విదల్చడు. పితృదేవతలకు సంవత్సరానికొక్కసారి తద్దినం పెట్టాల్సి వచ్చినందుకు బోలెడు బాధపడతాడు.

ఆడపిల్ల వంటిన బంగారం వుండరాదనేది ఆయనగారి థియరీ! మా అత్తగారి విషయంలోనూ ఇది వర్తిస్తుంది. అదేమంటే.. రాత్రింబవళ్లు దొంగలభయం కదా? పీక పిసికి వంటినున్న బంగారు ఆభరణాలను దోచుకెడతారనే భయం?

పెళ్లి సమయంలో చిన్న మెత్తు బంగారంతో నా వేలికి భటువు కూడా ఈ కారణంగానే చేయించి పెట్టని పిసినారి.

అదేమంటే.. విదేశీవనితలకు బంగారు ఆభరణాలపై మక్కువలేనప్పుడు... భారతీయ స్త్రీలు మాత్రం వాటికోసం ఎందుకు వెంపర్లాడటం? అంటాడు.

మనదేశంలో వున్నన్ని గోల్డ్ షాపులు ఏ దేశంలోనూ లేవనేది మామాగారి వాదన !. ఇండియాలో ఛైన్‌స్నాచర్స్ బెడద ఎక్కువగ వుండటానికి ప్రబల కారణం... మహిళలు వేలం వెర్రిగా మెడనిండా నగలు దిగేసుకోవటమేనంటాడు.

తానీ దేశ రాష్ట్రపతో.. ప్రధానో అయితే ఆడవారు నగలు ధరించరాదంటూ ఆర్డినెన్స్ తెస్తానంటాడు !

ఈ విషయం... అదే... నగల ప్రస్తావన పక్కన పెడితే... పెళ్లికి నాకు దమ్మిడీ కట్నం కూడా ఇవ్వలేదు. తన కుమార్తె విద్యాధికురాలు... పైగా కట్నం అడగటం, ఇవ్వటం చట్టరీత్యా నేరం... కాదు కూడదంటే పోఈసు రిపోర్టిస్తానంటూ బెదిరింపొకటి !

ఇదే ఖర్మరా బాబూ అనుకుని... కనకం అందంలో దేవకన్యను తలతన్నేట్టుండటంతో అన్నింటికి తలొగ్గి ఆయన కూతురు మెళ్లో మూడు ముళ్లూ వేశాను.

ఏమాటకామాటే చెప్పాలి. వరల్డ్ బూటీని తలదన్నే అందం కనకానిది!. కానీ దాని డాడీని చూస్తేనే వళ్లు మంట! అందకే పెళ్లినాడు వంగి ఆయన కాళ్లకు నమస్కారం

కథా నిలయం

కూడా చేలన్పించలేదు.

పెళ్లి అయిన తర్వాత... మూడు నిద్రలు.. పదహారు రోజుల పండుగ వెళ్లింది లగాయత... వుద్యోగం చేస్తానంటూ మంకుపట్టు పట్టింఇ కనకం !. చెవిలో జోరీగైంది! కాదంటే... కొత్త పెళ్లికూతురు... ఏదైనా అఘాయిత్యం చేసుకుంటుందోనే భీతి నన్ను కలవరపెట్టింది. సరేనని తలూపి గ్రీన్ సిగ్నలిచ్చాను. కనకం సంతోషంతో ఎగిరి గంతేసింది. అమాంతం నన్ను వాటేసుకుంది. తన కోరిక నెరవేరబోతున్నందుకు నన్ను ముద్దులతో ముంచెత్తింది (పెళ్లాం కదా నో సెన్సార్) ! పెట్ డాగ్‌లా... నా చుట్టూ తిరుగుతూ... తోకాడిస్తూ (సారీ ! తోక వుండదుగా)

నన్నెత్తుకుని గిరగిరా తిప్పింది.

దాని ముచ్చట చూస్తూ... ఏడిపించాలనే చిలిపి ఆలోచనతో 'కనకపు సింహాసనమున శునకము కూర్చుండబెట్ట...' అనే పద్యం బిగ్గరగా గుర్తొచ్చి ఆలపించాను.

ఆ క్షణం దాని ముఖం చూడాలీ... పాపం! అట్లపెనంలా నల్లగ మాడిపోయింది. చిన్నబుచ్చుకుంది. మనసు కష్టపెట్టుకుంది. అశ్రుపూరిత నయనాలతో 'నన్నలా పిలవద్దు...'

అంటూ కళ్లొత్తుకోవటం చూచిన నాకు బాధన్పించింది.

ఆడపిల్లలను ఏడిపించటమంటే నాకు మహా సరదా ! కాలేజీలో చదివే రోజుల్లో నేనంటే అమ్మాయిలకు హడల్ ! భార్య పట్ల భర్తకు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్రాలుంటయ్ కాబట్టి కనకాన్ని కాస్తంత ఏడిపించానంతే !

కనకమూ రాలుగాయే! నా పేరు గోవిందు కావటాన, 'భజగోవిందం... భజగోవిందం.. గోవందం భజమూఢమతే' అంటూ రాగం ఆలపించటం చూచి వుడుక్కోలేదు. హేపీగ నవ్వేశాను.

కనకానికి, సంగీతంలో ప్రావీణ్యం వుందని నన్నేడిపించటానికి ఆలపించిన పాట విన్నాక బోధపడింది!.

'నీకు సంగీతం కూడా వచ్చా..?' ఆశ్చర్యపోతూ అడిగేను.

'డిప్లొమా హోల్డర్ని - రేడియో, దూరదర్శన్‌లో మ్యూజిక్ ప్రోగ్రామ్స్ చాలా ఇచ్చాను. నేను 'ఎ గ్రేడ్ ఆర్టిస్టును' లేకపోయినా కాలరెగరేసినట్టు అభినయించి పోజుకొట్టింది.

'నీలో చాలా టాలెంటుందీ...' నోరు బార్లగ తెరిచాను.

'నాలో మరో తీరని కోరికుంది...'

'నాట్యం కూడా నేర్చుకున్నావా?... స్టేజి మీద ప్రోగ్రామ్స్ ఇస్తానంటావా ఏంటి?- నివ్వెరపోతూ అడిగాను.

'నో....'

'అంటే... ఇంట్లో నాచేత నాట్యం చేయిస్తావా ఏమిటి కొంపతీసి...?

'నా మనసులో మాట చెప్తే మీరేమంటారోని భయంగవుంది...'

'భయమా? నీకా?... ధైర్యంగ చెప్పచ్చు...'

'టీ.వీ. సీరియల్స్‌లో నటించాలని వుంది' ఠక్కున చెప్పింది.

'నటిగా రాణించాలనే కోరిక్కూడా తీరితే... హాపీనే...'

'అంటే బుల్లితెర నటిగా పేరు పొంది తర్వాత బిగ్‌స్క్రీన్ అదే వెండి తెరకు ఎగబాకుతానంటావ్ ! బాగుందే... నీ ధోరణి అద్భుతంగనుంది కనకం !' ఇప్పుడు నీ పేరు నటికి బొత్తి సూటవదు పేరు మార్చుకోవాల్సి వస్తుంది. సిద్ధాంతిగ్గారిని సంప్రతించి ఏ పేరైతే నీకు అచ్చొస్తుందో కనుక్కోవటం ముఖ్యం ! ఇప్పుడున్న పేరు స్క్రీన్‌కి బొత్తిగ సూటవదు. నీ పేరు విని ఎవరో ఎంకమ్మ అనుకునే ప్రమాదముంది...'

'ఆపుతారా అనవసరమైన వ్యాఖ్యానం... నేనసలు నటికావటం మీకు ఇష్టం లేదల్లేవుంది... కదూ?' సూటిగ నా కళ్లలోకి చూస్తూ అంది.

'నువ్వసలే రూపసివి ! నటివి కూడా అయితే నిన్ను పట్టుకోను నా తరమా?...'

'అనవసరంగ మీరేదో వూహించేసుకుంటున్నారు. నాకు బుల్లి తెరచాలు అక్కడితో ఫుల్‌స్టాప్. వెండితెరకు జంప్ అయ్యే కోరికి నాలో ఏకోశానా లేదు మహాప్రభో...' రెండు చేతులెత్తి దణ్ణం పెట్టింది.

'మీ ఆడాళ్లున్నారు చూశావ్ ఎందులోనైనా రాణిస్తారు. ఆటలు... పాటలు... డాన్స్... నటన... రాజకీయాలు... ఇలా చెప్తే లిస్ట్ చాన్తాడంత అవుతుంది...'

'మేం రాణిస్తుంటే మీ మగాళ్లకెందుకంట ఏడుపు? ఏడుపే కాదు... శోకాలు పెట్టేస్తున్నారు. మిమ్మల్ని మించి ఎదగటం హర్షించలేరు. కళ్లు !... వళ్లుమంట...' పళ్లునూరింది కసిగ.

'వామ్మో... వోరినాయనో... నవ్వింతటి జాణవని తెలుసుకోలేక.. పిచ్చోడినై నీ మెళ్లో మూడుముళ్లూ వేసి తప్పుచేశాను. నిన్ను భరించటం చాలా కష్టం. నావల్ల కాదు...' లెంపలేసుకున్నాను.

'అందుకే పెళ్లాం కదా... తేరగ వచ్చిందని మీ గుప్పిట్లో పెట్టుకోవాలనుకోకండి ! మాలోనూ అనేక రకాల టాలెంట్స్ వుంటయ్! భర్త ప్రోత్సాహముంటే... దేన్నైనా జయించగలం ! ఇంకెప్పుడూ నన్ను శునకం అనకండి ! అంటే నోటికి ఫెవికాల్ రాసి స్టిక్కర్ అంటించేస్తా....' ఉగ్రరూపం దాల్చింది.

చేస్తావ్ చెయ్యకేం చేస్తావ్ మహాతల్లీ... ఎంతకైనా తెగిస్తావే చండీ...నన్నొద్దనుకుని నీ దోవ నువ్వు చూచుకుంటే.. నేనేమో కాషాయం తొడిగి కమండలం చేతబూని సన్యాసుల్లో కలుస్తాననుకుంటున్నావేమో... అదంతా మనదగ్గర జాన్తానై !- ఒసేవ్ కళలకాణాచీ... నామాట విని... నీస్పీడు తగ్గించు. తగ్గించకుంటే కాళ్లు విరగ్గొడతాననుకోకు... నీ కాళ్లమీద పడతానే...'

'ఆ..! అలారండి దారికి ! అందితే జుట్టు లేకుంటే కాళ్లు ! ఇదేగా మగాళ్ల బుద్ధి. డిస్కషన్ నేటికి చాలించి లంచ్‌కి లేవండి. సన్డే కదా.. వంటావిడతో స్పెషల్ చేయించాను.. మెక్కుదురుగాని... పదండి...'

ఇద్దరం డైనింగ్ హాల్‌వైపు నడిచాం !

పెళ్లి అయ్యాక రచనా వ్యాసంగం నెల్లాళ్లుగ మూలపడింది ! కొత్త కాపురం... కొత్త సంసారం కావటంతో కథ రాయటం వైపు మనసుమళ్లలేదు.

సడన్‌గ ఐడియా తట్టడంతో 'పాడ్' ముందేసుకుని వంచిన తల ఎత్తకుండా కొత్త కథ రాయటంలో నిమగ్నమైనాను.

'అవునూ... మీరు రైటర్ కదా? మా ఫ్రెండ్ చెప్పింది. ఆ విషయం నాకు తెలియకపోవటంతో తెల్లముఖం వేశాను. మీకీ విద్య కూడా ఉందా?-'

'ఏంటీ వెటకారమా ! పుట్టుకతో నేను రైటర్ని...

రచనలు చేయటం నా వృత్తి ! డర్టీ జాబ్ చేయటం నీకిష్టం లేదు. నాదృష్టిలో జాబ్ చేయటం అంటే స్లేవరీ ! ప్రొఫెషన్‌లో ఫ్రీడమ్ వుండదు. పైవాడి దగ్గర చేతులు కట్టుకు నిలబడాలి ! అది నాకు నచ్చదు. నేనో ఫ్రీబర్డ్‌ని... నన్నెవరూ శాశించేవారు లేరు నాకు నేనే బాస్!... 'రాయటం ఓక్షణం ఆపి తలపక్కకు తిప్పి కనకం ముఖంలోకి చూస్తూ మాట్లాడాను.

'గుడ్' వెరీగడ్ ! - జీతం లేని జాబ్ మీది ! - బాగుంది... చాలా బాగుంది...'

'ఎగతాళి చేయనక్కర్లేదు వంశపారంపర్యంగ సంక్రమించిన ఆస్థి బోలెడుంది. సోషల్ స్టేటస్ కోసం 'లా' చేశాను ఏనాడూ కోర్టు మెట్లెక్కలేదు. ఆ ప్రొఫెషన్ పట్ల

నాకు లైకింగ్ లేదు. నా నవలలకు మార్కెట్లో మంచి డిమాండ్ వుంది. పాఠకుల్లో బోలెడు క్రేజ్ వుంది. మంచి ఫాలోయింగ్ వుంది. ఇవన్నీ చెప్పటానికి నాకు టైమ్ కుదర్లేదు. చెప్పలేకపోయాను... సారీ!!...'

నే చెప్పిందంతా విని కుక్కిన పేనే అయింది ! నోరు వెళ్లబెట్టింది.

తన భర్తకు మంచి బ్యాగ్రౌండే వుంది ! మంచి టేస్టున్నవాడు... అనుకుంది కనకం మనసులో.

'నేరాస్తున్న కథపేరు.. ఓసినా పెళ్లామా!?!-' ఎలావుంది టైటిల్?-'

అన్ని రచనల్లోనూ... ఆడదే సెంటర్ పాయింట్' పిచ్చి రాతలకు ప్రేరణ పెళ్లామేగా?...'

'ఐలైక్ యువర్ టేస్ట్ ! నువ్వు ఒక కళాకారిణివి కదా!?- మంచి అభిరుచి వుంది నీలో!...'

'భార్యను పొగడకండి... నెత్తినెక్కుతుంది.'

'ఏంటీ జోకా?-'

'కాదు ! రైటరైన మొగుడితో కాపురం కత్తిమీద సామే... జాగ్రత్తగ వుండాలి....'

'నాకిదొక్కటే యాక్టివిటీ ! - నీకుమల్లే నాలో బహుళ కళలు లేవు...'

'నో కామెంట్ ప్లీజ్ ! - బైదిబై నేను రేడియో స్టేషన్‌కి వెడుతున్నాను. మూజిక్ రిహార్సిల్సు... అటుపై పాటల రికార్డింగుంది - వచేటప్పటికి లేటవుతుంది. మీరు తినేసి పడుకుని గుర్రుపెట్టండి...' అని బై చెప్పి వెళ్లిపోయింది కనకం.

X X X

వస్తూనే కాళ్లకున్న చెప్పులైనా విప్పకుండానే 'ఏమండోయ్... మీకు గుడ్‌న్యూస్. చెప్తే సర్‌ప్రైజవుతారు...' అటూవచ్చి నా పక్క సోఫాలో కూచ్చుంది కనకం.

ఏమైవుంటుందబ్బా అంతగొప్ప న్యూస్ అనేసి టి.వీ. సీరియల్లో హీరోయిన్ ఆఫరొచ్చింది! రెండువేల ఎపిసోడ్స్ సాగుతుందట. నాకు వాళ్లిచ్చే రెమ్యూనరేషన్ ఫైవ్ లాక్స్ - ఇదిగో చక్కు... లక్ష ఎడ్వాన్సిచ్చారు...' తన బ్యాగ్‌లోంచి చెక్కు తీసి నాకు చూపింది.

'ప్రొడ్యూసరెవడో కాని పనికిమాలినవాడై వుంటాలిక్ష్మ - న్యూఫేస్‌వి, ఎన్నడూ కెమేరా ముందు నిలబడని దానివి... నీకింత గ్రాండ్ రెమ్యూనరేషనంటే

నమ్మలేకపోతున్నాను...'

'ప్రొడ్యూసర్ నా క్లోజ్ ఫ్రెండ్ అంకులేనండి. కొత్త అమ్మాయిని సీరియల్లో హీరోయిన్ పాత్రకి ఎన్నుకోవాలనుకున్నారట. నన్ను నా పర్సనాలిటి... బ్యూటీ చూచి అంకుల్ అదిరిపోయాడు. డైరెక్టర్ నన్ను చూసి సెలక్షన్ ఒ.కే. చేశాడు. వెంటనే అడ్వాన్సిచ్చారు. షూటింగ్ వచ్చేవారం నుంచే...' తెగ సంబరపడింది చెప్తూ.

షాక్ తిన్నవాడిలా వుండిపోయాను.

'సీరియల్ కంప్లీట్ అయ్యేలోపు మరో సీరియల్‌లో నటించకూడదని కండిషన్‌తో అగ్రిమెంట్ మీద సంతకం చేయించుకున్నారు.'

'నాకు తెలుసే... ఏనాటికైనా నన్ను 'ఛీ' కొట్టి నటిగ సెటిలైపోతావని ! - తప్పు నీది కాదు నీ అందానిది !6 ఏ అందం చూచైతే ముగ్ధుడినై నిన్ను పెళ్లి చేసుకున్నానో... అదే అందం మనలను దూరం చేస్తుంది అదే నా బాధ !-'

'ఇదేం దురాలోచనండీ...?-'

'షూటింగ్ అంటే... వేళాపాళా వుండదు. తిండీతిప్పలుండవ్ టైమ్ ప్రకారం ! - మన అన్యోన్యతకు సీరియల్ గండికొడుతుంది. నువ్వేమో అలిసిపోయి ఇంటికొస్తావ్. నిద్ర కరువై... ఇంటికి రాగానే కళ్లు మూతలుపడతయ్. ఇహ మన సంసారం... మహాసాగరమే ! - ఎవరికి వారే యమునా తీరే... నీరూటు నీది... నారూట్ సపరేట్ ! - అండ్రస్టాండ్...'

'ఏం మనిషండీ మీరు? పైగా పెద్ద రైటరంటారు... ఇలా డీలాపడిపోతారేం? - 'బుజ్జగించింది. కాదు నన్ను కూల్ చేయసాగింది. నవ్వింది దువ్వింది.

దాని మాటలకు ఐస్ ముక్కలా కరిగిపోయాను.

వారం గిర్రన తిరిగొచ్చింది, ఇంటిముందు కారొచ్చి ఆగింది 'ఇదిగో... ఏమండీ... నేను షూటింగ్‌కి వెళుతున్నాను. మొబైల్లో మాట్లాడతాను.. వస్తాను.. బై...' బాత్‌రూమ్‌లో వున్న నాకు విన్పించేలా బిగ్గరగా కేకేసి చెప్పింది కనకం !

ఓసి నా పెళ్లామా... నీ ఆశ నెరవేరింది. నీకల నిజమైంది... యువార్ లక్కీ మైడియర్ శునకమా...' బాత్‌రూమ్‌లో టవల్‌తో వళ్లు తుడుచుకుంటూ నాలో నేను గొణుక్కున్నాను.

--- సమాప్తం ---